ప్రజాస్వామ్య బద్ధంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

జిల్లాలో గన్‌లైసెన్స్ కల్గిన 218 తుపాకుల డిపాజిట్ : ఎస్పీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనిజిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి(ఐపీఎస్) పేర్కొన్నారు.ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతు ఎలక్షన్ నియమావళి ప్రకారం అనుమతితో కూడిన తుపాకులు(గన్ లైసెన్స్) కల్గి ఉన్న వ్యక్తుల నుంచి అసెంబ్లీ ఎన్నికల దృశ్య వారి వద్ద నుంచి తుపాకులకు తిరిగి పోలీసు డిపార్ట్మెంట్ అధికారులు డిపాజిట్ చేయించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ప్రజాస్వ్య బద్దంగా,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఓటరు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో గన్ లైసెన్స్‌లు కల్గి ఉన్న 218 వ్యక్తుల నుంచి మొత్తం 218 తుపాకులను డిపాజిట్ చేయించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఈ నెల 31వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలి: కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29, ప్రభాతవార్త : ఈ నెల 31వ తేదీ వరకు 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఓటు వజ్రాయుధం అని, ఓటు హక్కును తప్పకుండ వినియోగించుకోవాలని సూచించారు. శాసనసభ ఎన్నికలు ఎన్నికలు మరో నెల రోజులు ఉన్నందున ఓటు హక్కును వినియోగించుకోవటానికి 18ఏండ్లు నిండిన వారు వెంటనే ఈ నెల 31వ తేదీలోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 31వ తేదీలోపు ఓటరుగా నమోదు చేసుకునే వారు ఓటు హక్కును వినియోగించుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో కూడ ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఎన్నికల నామినేషన్లు ఆరంభం అయితే ఇక ఓటరు నమోదు అనేది ఉండదని వెంటనూ అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు ఓటరుగా నమోదుకు అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు. ఉచిత డయల్ నెంబర్ 1950కు ఫోన్ చేసి ఓటరు జాబితాలో పేరు లేకపోయినా పేరులో ఏమైనా తప్పులు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ కల్పించిన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహేశ్వరం కాంగ్రెస్‌లో నలుగురి మధ్య ఆధిపత్య పోరు

ఐదో వ్యక్తిని రంగంలోకి దింపిన కాంగ్రెస్ అధిష్టానం
సబితమ్మకు దీటైన వ్యక్తి కెఎల్ఆర్ అంటు సీనియర్లు కితాబ్
చిగురింతకు పార్టీ టికెట్ రాకపోవడంతో ఆందోళనలో నాయకులు

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 29 (ప్రభాతవార్త): మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌లో ఒక సారిగా వర్గ విభేదాలు బట్టబయలు కావడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అయోమయంలో పడ్డారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైకి అంత ఒకటేనని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇచ్చిన సాంకేతాలు కేవలం తూతూ మంత్రమేనని తేలిపోయింది.మహేశ్వరం టికెట్ కోసం ప్రధానంగా పోటిపడుతున్న నాయకులు కొంత కాలం పాటు ఎవ్వరికి వారే టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తునే నియోజకవర్గంలో మాత్రం టికెట్ ఎవ్వరికి వచ్చిన అందరు కల్సి పనిచేతామని పార్టీ కార్యక్రమాలు, సభలు సమావేశాల్లో ప్రసంగాలు చేశారు. కాని టికెట్ ప్రకటించే సమయానికి, పార్టీ ముఖ్య నాయకులు టికేట్ ఆశిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నర్సింహ్మారెడ్డి,దేప భాస్కర్‌రెడ్డి,ఎనుగు జంగారెడ్డి,చల్లా నర్సింహ్మారెడ్డిలు మహేశ్వరం టికెట్ కోసం టిపిసిసి, ఎఐసిసి నాయకులతో భారీ ఎత్తున పైరవీలకు శ్రీకారం చుట్టారు. ఈ విషయంలో ఈ నలుగురు నాయకులు డిల్లీ పోవడం రావడంలో గత కొంత కాలంగా బిజీ బిజీగా గడిపారు.ఈ నలుగురు నాయకులు నియోజక వర్గంలో ఎవ్వరికి వారే తమకంటు ఒక వర్గం ఏర్పాటు చేయడంలో కీలకంగా ప్రయత్నాలు చేశారే కాని పార్టీలో ఎవ్వరో ఒకరికి టికేట్ ఇప్పించుకోని పార్టీ నాయకులు కార్యకర్తలకోసం పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేతామనే తపన వీరిలో కనిపించక పోవడం వల్లనే మహేశ్వరం టికెట్‌ను ఖరారు చేయడంలో రాష్ట్ర, కేంద్రస్థాయిలోని కాంగ్రెస్ నాయకులు మొదటి నుంచి కూడా కాలయాపన చేస్తువచ్చారు. ఈ నలుగురు నాయకుల మధ్య కొరవడిన ఐక్యత వల్లనే కాంగ్రేస్ ఐకమాండ్ చివరి క్షణంలో కొత్తగా కెఎల్ఆర్‌ను కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని అభ్యర్థిగా రంగంలోకి దింపడం జరిగిందని అనేక మంది రాజకీయ నిపుణులు,మేదావులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైన పేర్కొన్న ఈ నలుగురు నాయకులు కూడా స్థానికంగా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన వారు అందులో రాజకీయంగా అనుభవం ఉన్న వాళ్లు.ఈ నలుగురు చేసిన కొన్ని తప్పుల వల్లనే స్థానికంగా మహేశ్వరం ప్రాంతానికి చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా ఉండక పోవడానికి ప్రధాన కారణమని ప్రచార ం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో గత పది సంవత్సరాలుగా మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికేట్ ఆశిస్తు వస్తున్న దేప భాస్కర్‌రెడ్డి పలు సార్లు టికేట్ తెచ్చుకోవడంలో వైపల్యం చెందుతు వస్తున్నారు. గతంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ టికేట్‌పై పోటి చేసిన దేప భాస్కర్‌రెడ్డి అనంతరం రాజకీయ పరిణామాలతో తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన రెండవ సారి కూడా కాంగ్రెస్ టికేట్ దక్కించుకోలేక పోయ్యారు. గతంలో ఇప్పటి మాదిరిగానే సబితాఇంద్రారెడ్డి స్థానంలో మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ టికెట్ దక్కించుకోని తీగల క్రిష్ణారెడ్డి టిడిపి చేతిలో అనాడు ఓటమి పాలయ్యారు. మూడవసారి కూడా కాంగ్రెస్ టికేట్ కాంగ్రెస్ నుంచి పి సబితాఇంద్రారెడ్డికే టికెట్ దక్కడం ఆమే కాంగ్రెస్ చేతి గుర్తుతో విజయం సాదించడం అనతరం బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడం మంత్రిగా ఆమే కొనసాగుతున్నారు.నాటి నుంచి నేటి వరకు కూడా కాంగ్రెస్ పార్టీలో కీలంగా పార్టీ కోసం పార్టీ కార్యక్రమాల తోపాటు ఎక్కడ ఎమి జరిగిన క్యాడర్‌కు అందుబాటులో ఉంటు వస్తున్న ఆయన కూడా ఈ సారి టికెట్ ఎందుకు తెచ్చుకోలేక పోయ్యారనేది ఒక ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రేస్ పార్టీలో సబితా ఇంద్రారెడ్డి కుటుంభానికి మరింత దగ్గర కొనసాగిన బడంగ్‌పేట్ మున్సిపల్ మేయర్ చిగురింత నర్సింహ్మారెడ్డి బాలపూర్ నివాసి కాంగ్రేస్ పార్టీలో కీలక వ్యక్తిగా కొనసాగుతు అంచలంచలుగా ఎదుగుతు సామాన్య మధ్య తరగతి ప్రజల అభిమాన్ని చురగొన్న చిగురింత గ్రామ సర్పంచ్‌గా బడంగ్‌పేట మేయర్‌గా కొనసాగు తువస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ గుర్తుపై కార్పోరేటర్‌గా గెలిచిన చిగురింత నర్సింహ్మారెడ్డి అనువూహ్య పరిణామాల మధ్య మంత్రి సబితాఇంద్రారెడ్డి జోక్యంతో టిఆర్ఎస్‌లోకి వెళ్లగా మేయర్‌గా కొనసాగుతున్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి,చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి మధ్యన

కొంత రాజకీయంగా వచ్చిన విభేదాలతో ఆమే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అంతే వేగంగా ఆమే ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ సమక్షంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇలా వెనువెంటనే జరిగిన రాజకీయ సమీకరణలో భాగంగా పారిజాత నర్సింహ్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనే సాంకేతాలు ప్రజలోకి బలంగా వెళ్లాయి. దీంతో టిపిసిసి, ఏఐసిసి నాయకుల నుంచి కూడా తగిన ఆశీర్వాదాలు రావడంతో చిగురింత పారిజాత నర్సింహ్మారెడి మంత్రి సబితాఇంద్రారెడ్డి క్యాడ ర్‌ను తమ వైపుకు తిపుకోవడంతో కీలక భూమిక పోషించారనే ప్రచారం జరుగుతుంది. పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎమి జరిగిన ఆమే క్షణాలో వారిని పరామర్శించడం, శుభకార్యాయాలు,చావులు, ఇతరాత్ర వంటి కార్యక్రమాలకు వెళ్లడంతో మంత్రి సబితాఇంద్రారెడ్డికి దీటుగా ఎదగారనే ప్రచారం కొనసాగుతుంది. ఇలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికేట్ ఇవ్వక పోవడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు, కింది స్థాయి కార్యకర్తలు ఒక సారిగా ఆందోళనకు గురయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు బడంగ్‌పేటలో అదివారం నాడు పెద్ద ఎత్తున సభ నిర్వ హించారు. ఖచ్చింతగా కాంగ్రేస్ పార్టీ టికెట్ పారిజాతకే కేటాయిం చాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష్యుడు రేవం త్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి,కొమిటిరెడ్డి వెంకట్‌రెడ్డిల పై స్థానిక సీనియర్ నాయకులు కార్యకర్తలు ఒక సారిగా విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తులకు టికెట్ ఇవ్వకుండా కొత్తగా అభ్యర్థిని ప్రకటించడంతో అంతర్యమేటని పలువు నియెజకవర్గం స్థాయినా యకులు రకరకాలు ప్రశ్నిస్తున్నారు. దీంతో అదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి చిగురింత నర్సింహ్మారెడ్డి, పారిజాతరెడ్డిలు మాట్లాడారు. ఇంక కాంగ్రేస్ పార్టీ నాయకులు తమ కు న్యాయం చేసి టికెట్ తమకు ఇస్తారేమోననే ఆశాభావం వ్యక్తం చేశారు.దీంతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో అయోమయం ఏర్పడింది. ఇక చల్లా నర్సింహ్మారెడ్డి కూడ కాంగ్రేస్ పార్టీలోనే ఏళ్ల తరబడి కోనసాగుతు పార్టీ కోసం పనిచేస్తు వస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఆయన కూడా నియోజకవర్గంలో పార్టీలో తనకంటు ఒక వర్గాని తయారు చేసుకొని ముందుకు సాగు తున్నారు. ఆయన కూడా మహేశ్వరం టికెట్ అశించి నిరుత్సహానికి గురయ్యరు. ఇక నాల్గవ వక్తి ఎనుగు జంగారెడ్డి గతంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మనిగా కొనసాగారు. ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట కాలంలో పార్టీ కోసం కింది స్థాయిలో క్యాడర్‌ను కాపాడుతు వచ్చారు, ఆయన కూడా కాంగ్రెస్ పార్టీ టికేట్ కు తీవ్రంగా ప్రయ త్నాలు చేస్తు వచ్చారు.ఈ నలుగురు నాలుగు రకాలుగా పోటి పడి అదిపత్యం కోసం వెళ్లడం,ఈ నలుగురి మధ్య సమన్వయం లేకపోవడంతోనే కాంగ్రేస్ పార్టీ ఐదవక్తిని రంగంలోకి దింపినట్లు ప్రచారం జరుగుతుంది. ఇలా ఉంటే మరో పక్క కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీఅది స్టానం ఐదవక్తిని రంగంలోకి దింపడానికి గల కారణాలపై పార్టీలో ప్రజల్లో తర్జన భర్జనలు జరుగుతున్నాయి. మరో ముడు నాలుగు రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి పరిణామాలు జరుగుతాయో వేచిచూదాం.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన
బీఆర్ఎస్ పార్టీని ఓడించండి

మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీయాదవరెడ్డి

మర్పల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త : తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రేస్ పార్టీ సోనియగాంధీ తెలంగాణను ఇస్తే 10 సవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి ఓటుతో గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం నాడు మండలంలోని కోంశట్టిపల్లి గ్రామం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంబించారు. గ్రామంలో భారీ ర్యాలి నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ కళ్లిబొల్లి మాటలతో కాలం గడిపి అందినంత దోసుకున్నా గనత వారికే దక్కిందని అన్నారు ఉద్యోగాలు విద్య గాలికి వదిలారని ఎందరో విద్యార్థులు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు ఇచ్చిన హామీలు గాలికి వదుల డమే వరి తంతని దళిత ముఖ్యమంత్రి మూడెకరాల భూమి డబల్ బెడ్‌రూమ్ ఇండ్లురుణమాఫి సవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇలా ఎన్నో మయమాటలు చెప్పి ప్రజలను దగా చేశారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పవనాలు వీస్తున్నాయని కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండులక్షల రుణమా ఫిమహీళలకు నెలకు 2500 ఉచిత బస్సు ప్రయాణం వంటి పధకాలు అమలు జరుగుతాయని తెలిపారు. కాంగ్రేస్ హయం లోనే గ్రామాలు అబివృద్ధి చెందాయని అన్నారు కాంగ్రేస్ పార్టీకి ఒటేసి వైయస్సార్ పాలనను తిరిగి తేవాలని అన్నారు మరిచిపోయి బీఆర్ఎస్ ఒటేసై ఇప్పుడు అప్పుల పాలుచేశారు. గాని మళ్లీవసై రాష్ట్రన్ని అమ్ముకుంటారని అన్నారు మాజీ ఎమ్మెల్సి యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రేస్ పాలన కోరుకుంటున్నారని ప్రసాద్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెనిపిం చాని కోరారు. జిల్లా గ్రంధలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఒటమి ఖాయమని వారు చెప్పె కళ్లీబొల్లి మాలలు నమ్మవద్దని ప్రసాద్ విజయానికి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని మర్పల్లి మండలం నుండి 5000వేల మెజార్టీ ఇవ్వలని కోరారు. బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు కృష్ణరెడ్డి మండల పార్టీ అద్యక్షులు రవెందర్ రఫి తదిత రులు ప్రసంగించారు. ఈసమావేశంలో నాయకులు శంకరయ్యగౌడ్ నర్సింలు రఘుప తిరెడ్డి సురేష్ పస్సి సలీమ్ అశోక్ సుబాష్‌యాదవ్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

జోరుగా సాగుతున్న టీఆర్ఎస్ ప్రచారంలో నిరసనలు

మహల్ ఎలికట్టలో నిరసనలు వ్యక్తం చేసిన మహిళలు, యువకులు.
తమ గ్రామాన్ని ఎందుకు పట్టించుకోవు అంటూ సర్పంచుని నిలదీసిన మహిళలు

సర్పంచి సాయిప్రసాద్‌యాదవ్‌ను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

షాద్‌నగర్, అక్టోంబర్ 29, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని మహల్ ఎలికట్ట గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు టీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్న సందర్భంగా పలువురు మహిళలు తమ గ్రామాన్ని పట్టించుకోవడం లేదని, అభివృద్ధి చేయట్లేదని మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలోని ఐరన్ ఫ్యాక్టరీ వల్ల తమ పంటలు నాశనమైపోతున్నాయని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, గ్రామానికి రహదారి నిర్మించాలని, పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ త్వరలోనే గ్రామ సమస్యలు తీరుస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రచారం అనంతరం ఎమ్మెల్యే వెళ్లిన తరువాత గ్రామ మహిళలు, పలువురు యువకులు సర్పంచి సాయిప్రసాద్‌యాదవ్‌ను, వార్డు సభ్యుడు మహేష్‌లను గ్రామ సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గ్రామంలో ఒకరి కూడా డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు కాలేదని, పరిగి రోడ్డు నుంచి గ్రామానికి వచ్చే రహదారిని నిర్మించాలని, వీధి దీపాలు సహితం సరిగ్గా లేకపోవడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన వారిలో గ్రామ మహిళలు లక్ష్మమ్మ, అమృతమ్మ, ఢిల్లీ లక్ష్మమ్మ, నిర్మలమ్మ, మణెమ్మ, అనిత, యువకులు యాదగిరి, రామ్, మల్లయ్య, ఇసారి రామ్, శివకుమార్, రాజు తదితరులు ఉన్నారు.

సబితమ్మ విజయం అభివృద్ధి సంక్షేమానికి శ్రీరామరక్ష

కందుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త: మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో ప్రగతిపథాన దూసుకు పోతుందని జరుగబోయే ఎన్నికలలో మళ్లి సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకుంటే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆదివారం మండల పరిదిలోని లేమూరు,మీర్ఖాన్‌పేట్, పులిమామిడి, గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి పి సబితాఇంద్రారెడ్డి తరపున అనుచరులు స్తానిక నరపజా ప్రతినిదులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి బిఆర్ఎస్ పాలనలో ముఖ్య మంత్రి కేసిఆర్ సారద్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలిచాయన్నారు కందుకూరు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్తాయిలో అమలు జరుగాలంటే సబితాఇంద్రారెడ్డి గెలిపించుకోవాలన్నారు. మండలంలోని మారుమూల ప్రాంతమైన మీర్ఖాన్‌పేట గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు కానున్నదని దానికి అనుబందంగా 450 పడకల ఆసుపత్రి రానున్నదన్నారు. జరుగబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ విజయాన్ని ఎవ్వరు నిలువరించలేరని తెలంగాణాలో మళ్లి వచ్చేది కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ యే నని ధీమా వ్యక్తం చేశారు. అయా గ్రామాల సర్పంచ్‌లు పంరంజ్యోతి, అనితాశ్రీనివాస్, ఎంపిటిసిలు కాకిరాములు, సురేష్, నాయకులు అమ రేదర్‌రెడ్డి, మేఘనాద్‌రెడ్డి, చిర్రసాయిలు, అంజయ్యగౌడ్, లచ్చానాయక్, లక్ష్మినర్సింహ్మారెడ్డి, పాండు గౌడ్, రేవంత్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సామయ్య, బాబురావు, మహేందర్, శ్రీదర్, సమీయోద్దిన్, గండు నర్సింహ్మ, జంగయ్య, దీక్షిత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ అంటే స్కీములు కాంగ్రెస్ అంటే స్కాములు

ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త : బీఆర్ఎస్ అంటే స్కీములను, కాంగ్రెస్ అంటే స్కాములని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మేడ్చల్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మంత్రి రోడ్ షో నిర్వయించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరగా వారికి కండువా కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. రోడ్ షో పర్యటనలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి మంత్రిని బారీ గజమాలతో సత్కరించారు. అనంతరం వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుంతుందని, దేశంలో ఇలాంటి సీఎం ఎక్కడా లేరని అన్నారు. పది ఏండ్ల కాలంలో తెలంగాణలో సీఎం అమలు పరిచిన పథకాలతో ప్రతి ఇంటికి, పేద ప్రజలకు లబ్ధి చేకూరిందని అన్నారు. మన పథకాలు దేశంలో ఎక్కడా లేవని రెండు వందల ఉన్న పించన్‌ను రెండు వేలు చేశారని, దానిని మూడు వేలు చేయబోతున్నారని తెలిపారు. అదే విదంగా రైతు బందును రూ 10 వేల నుంచి రూ. 15 వేలు చేయబోతున్నారని, ఇంటింటికి నల్లా నీరు అందించారన్నారు. బీఆర్ఎస్ అంటే, సీఎం కేసీఆర్ అంటే స్కీములని, కాంగ్రెస్ అంటే స్కాములని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దేశాన్ని భ్రష్టుపట్టించిందని, ఏ వర్గానికి న్యాయం చేయలేదని ఆరోపించాడు. నాడు కనీసం గ్రామాల్లో పశువులు తాగడానికి నీరు దొరికేది కాదని, నేడు ఏ చెరువు చూసినా నీటితో గలగలలాడుతున్నాయన్నారు. ఇక్కడ ఎంపీగా గెలిచిన వ్యక్తి నాలుగేండ్లు దాటినా ఎవరికేమి చేశాడని, నయా పైసా కర్చు చేసి ఏ పనైనా చేశాడా అని ప్రశ్నించాడు. ప్రతి రంగంలో రాష్ట్రం అభివృద్ధి చెంది, దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందంటే అది సీఎం కేసీఆర్ చేసిన ఘనత అని తెలిపారు. కాంగ్రెసోళ్లు ప్లాట్లు అమ్ముకుని సీట్లు కొనుక్కుని వస్తున్నారని, పాసిపోయిన మొకాలతో వస్తున్న వారిని ఎవరు గుర్తు పట్టరని ఆరోపించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు వేయించానని, దేవాలయాలను అభివృద్ధి చేశానని మంత్రి అన్నారు.

మేడ్చల్‌లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి

తాను చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదని, తన కన్నా మంచి పనులు చేసిన వారు ఎవరైనా ఉంటే వారికి ఓటు వేసినా తనకేమి బాధ లేదన్నారు. పనులు చేసిన వారు ఎవరు లేరని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ వారికి డిపా జిట్ కూడ రాదని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ వైస్ రమేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమ ల్లారెడ్డి, నర్సింహారెడ్డి, విష్ణుచారీ, రామస్వామి, దేవ, శివకుమార్, నవీ న్‌రెడ్డి, మహమ్మద్ అలీ, నరేందర్, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రవణ్ కుమార్, మధూకర్ యాదవ్, రాఘవేందర్ గౌడ్, సందీప్ గౌడ్, దర్మన్, రవి, శేలేందర్, తదితరులు పాల్గొన్నారు.

కారులో కలకలం...

బీఆర్ఎస్ కు బై..బై...చెప్పిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల
-కొనసాగనున్న రాజీనామాలు

వికారాబాద్,అక్టోబర్ 29, ప్రభాతవార్త: కారు జోరు వికారాబాద్‌లో తగ్గిందని, కారులో కలకలం మొ దలైందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. దానికి తగ్గట్లుగానే రాజీనామాల పర్వం గులాబీ పార్టీలో మొదలైంది. గత కొన్ని రోజుల క్రితం పార్టీ సీనియర్ నాయకులు సనగారి కొండల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.రాంచెంద్రారెడ్డి, ధారూరు మండల సీనియర్ నాయకులు జె.హన్మంత్‌రెడ్డిలు పార్టీని వీడటంతో కారు జోరు కాస్తా తగ్గింది. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ఆమె భర్త చిగురల్లపల్లి రమేశ్‌కుమార్ సైతం బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామ చేయడంతో పార్టీలో కలకలం మొదలైందని పలువురు చర్చించుకుంటున్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పదవీ బాద్యతలు చిగుర్లపల్లి మంజుల రమేశ్ చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ తో విభేధాలు తలెత్తడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కుర్చీ ముళ్ళ కుర్చీల భావించి బాద్యతలు నిర్వర్తించింది. మున్సి పల్ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలనుకు న్నా.. ఎమ్మెల్యే ఆ నంద్ ప్రత్యక్షంగాను.. పరోక్షం గానే అడ్డుపడే వారని చైర్‌పర్సన్ మంజుల ఆవేదన వెలి బుచ్చారు. దీంతో మున్సిపల్ అభి వృద్ధి తాను ఆశించిన స్థాయిలో చేయలేక పో యానని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా చైర్‌పర్సన్‌ను అనే కనీస గౌరవం లేకుండా మున్సి పల్ పాలకవర్గంలో ఎన్నో ఇబ్బందులు ఎమ్మెల్యే ఆనంద్ తలపెట్టారని రాజీనామ లేఖలో పేర్కొంది. పార్టీ విధివిధానాలపై గౌరవం ఉన్నప్పటికీ గత నాలుగు ఏళ్ళుగా ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలను భరించలేక, పార్టీలో సరైన గౌరవం దక్కక పోవడం వల్లనే తాను రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొంది. మున్సిపల్ చైర్

ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరించాను: మంత్రి తలసాని

కాలనీ వాసులతో జరిగిన ముఖాముఖిలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఎర్పడిన తరువాతనే మినీ ఇండియాగా పిలుచుకునే హైద్రాబాద్ నగరం దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా గుర్తింపును పొందిందని సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని ముషీరాబాద్ చౌరస్తా వద్ద గల విజయలక్ష్మీ టవర్స్‌లో వివిధ అపార్ట్‌మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైద్రాబాద్ నగరంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, జయదుర్గా, జయలక్ష్మీ, లక్ష్మీ తదితర అపార్ట్‌మెంట్‌ల అధ్యక్షులు గిరిధర్, దేవేందర్, పద్మజ, డాక్టర్ గాయత్రి, అర్జున్ అవార్డు గ్రహిత శోభ, రామలింగేశ్వరరావు, కృష్ణనగర్ కాలనీ అధ్యక్షుడు అశోక్, పంచశీల్ కాలనీ అధ్యక్షుడు అనిల్, ఎంఐజీ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, వెంకటేషన్ రాజు, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాతకు అండగా నిలుస్తాం

ఎమ్మెల్యే వివేకానందకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్న కాలనీ వాసులు

జీడిమెట్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త: 130 సుభాష్‌నగర్ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీ సంక్షేమ సంఘ వారు శనివారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో తమ కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే కెపి వివేకానంద నిరంతరం అందుబాటులో ఉంటూ అడిగిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ, మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సహకరిస్తు, సంక్షేమ పథకాలను కాలనీ వాసులకు అందిచడానికి కృషి చేస్తున్నందుకు గాను కాలనీ వాసులు అందరం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే వివేకానందను ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అదే కాలనీకి చెందిన 50మంది, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు రాజకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి.వెంకటయ్య, జి.పవన్, మహిపాల్‌గౌడ్, సిహెచ్ విజయ్ కుమార్, ఏ.రవికుమార్ తదితరులు పార్టీలో చేరారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

ఎసిపి ఎన్.సుధీర్

కంటోన్మెంట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: శాసన సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని గోపాలపురం ఏసిపి ఎన్.సుధీర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడ్డగుట్ట, లోహియా నగర్, ఈస్ట్ మారేడ్‌పల్లి, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం అంబేద్కర్ నగర్, ఆజాద్ చంద్రశేఖర్ నగర్, వడ్డెర బస్తీ, తుకారాంగేట్, మహేంద్రహిల్స్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తూ పోలీస్ బందో బస్తుతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు ఎస్ఐ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు

అమరం శ్రీనివాసరెడ్డి దంపతులకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వాని స్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట అక్టోబరు 29,ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అభ్యర్థిని ప్రకటించడంలో బీజేపీ అధిష్టానం నిర్లక్ష్యంతో తీవ్ర అసంతృప్తి చెందిన బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు అమరం శ్రీనివాసరెడ్డి దంపతులు ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువాను కప్పి అమరం దంపతులు బీఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న అమరం శ్రీనివాసరెడ్డి బేగంపేట డివిజన్ లో పట్టున్న నాయకుడని,ఆయనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని,తాను బేగంపేట శ్యాంలాల్‌లో శ్మశాన వాటిక (మహాపరినిర్వాణ) నిర్మాణ విషయం లోనూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించారని,ఆ సమయంలో అమరం కూడా తన వంతు సహకరించారని గుర్తు చేసారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో రాకేష్ (రాజు), దుబాయ్ యాదగిరి, మోహన్, బబ్లూ, కిరణ్, సాయిగౌడ్, నరేష్‌గౌడ్, యువరాజ్, రవి,జగదీష్,చిన్నా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్. బీ ఆర్ ఎస్ నాయకులు టి.శ్రీహరి,డి.వి.నరేందర్‌రావు,సి.సత్యనారాయణ,భారీ సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు

అవార్డును అందుకున్న డా.రాజు

నిజాంపేట్, అక్టోబర్ 29, ప్రభాతవార్త : ఐటీ టీవి గ్లోబల్ మీడియా అవార్డుల ఉత్సవం శనివారం రాత్రి టీ హబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రగతినగర్‌కు చెందిన ప్రముఖ వైద్యులు, సంఘ సేవకులు డాక్టర్ ఎమ్.ఆర్.ఎస్ రాజుకు ఉత్తమ సామాజిక కార్యకర్తగా పురస్కారాన్ని సినీ హీరో సుమన్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. సమాజంలోని వివిధ సంస్థల పట్ల సకాలంలో స్పందిస్తూ, అవసరమైన సహాయ సహకారాలందిస్తున్న డా.రాజుకు ఈ అవార్డునివ్వడం ఆనందంగా ఉందని ఐటి టీవీ చైర్మన్, ఎండి రమణ భూపతి, సీఈఓ తోట రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా.రాజు మీడియాతో మాట్లాడుతూ అవార్డులు మన బాధ్యతలను గుర్తు చేస్తూ, మరింతగా సమాజ సేవ చేయడానికి ప్రేరేపిస్తాయన్నారు.

కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య నందిత

రెజిమెంటల్ బజార్‌లో పాదయాత్ర చేస్తున్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. ఆదివారం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, ధర్జీ బస్తీ, చీపురు బస్తీ పరిసర ప్రాంతాల్లో విసృత్తంగా పర్యటించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. లాస్య పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. ఓటర్లు అభ్యర్థి లాస్యను మంగళ హారతులతో అడుగడుగున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆకులరూప, జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు అజయ్, అశోక్, బత్తుల నారాయణ, అమర్, దాసరి కర్ణకుమార్, సత్య నారాయణ, కాశిరెడ్డి, పనస సంతోష్, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అంటేనే బిఆర్ఎస్ : మ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త : సంక్షేమం అంటేనే బిఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. ఆదివారం సూరారం డివిజన్ జై భీం నగర్ 60గజాలకు చెందిన 50మంది యువకులు ఎమ్మెల్యే నివాసం వద్ద ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్‌లో జరిగే అభివృద్ధిలో యువకులు, మహిళలు భాగస్వామలు కావాలన్నారు. నర్సింహా, సతీస్, రమణ, కుమార్, అనిల్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజశేఖర్, బాల కృష్ణ, పవన్‌కుమార్, సుబ్బారావు, రత్నం, రవి, కె.శ్రీను, ఎల్లయ్య, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

వర్రి తులసీరామ్

కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వర్రి తులసీ రామ్ విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం 6వ వార్డులోని నందమూరి నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు బిజెపి అధ్యక్షులు బి.అజయ్ కుమార్, బానుక మల్లికార్జున్, నాయకులు ప్రతీక్ జైన్, నరేందర్,సంతోష్ రెడ్డి, సాయిప్రసాద్, శ్రీకాంత్, దశరాత్ రెడ్డి, కిషోర్ యాదవ్ పాల్గొన్నారు.

నేత్రపర్వం భారతీయ నాట్య కళాసేవా వైభవం

విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్

కళాకారులు, గురువులను సత్కరిస్తున్న మధుసూదన్ తదితరులు

నాంపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ నాట్య కళాసేవా వైభవాలు నేత్రపర్వంగా మానసిక ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్ అన్నారు. కళా సామాజిక సేవాకార్యక్రమాల్లో వంద ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్న ఆర్.కె కళా ఫౌండేషన్ జాతీయస్థాయిలో భారతీయ నాట్య కళాసేవా వైభవం పేరిట పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. రంజిత్‌కుమార్ నిర్వహణలో ఆదివారం ఉదయం లయన్ చిల్లా రాజశేఖరరెడ్డి సభాధ్యక్షతన జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్జి మధుసూదన్ విశిష్ట అతిథి ఏపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్, గౌరవ అతిథులు కె.మంజుల, ప్రవీణ్‌కుమార్, అలీఖాన్, నాట్యగురువులు భవ్యసాయి, భరణిక్రాంతి, డా. రంజిత్‌కుమార్ తదితరులతో కలిసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రముఖ కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, ఆంధ్రనాట్యం తదితర శాస్త్రీయ నృత్యప్రదర్శనలతో ఆహుతులైన అశేషప్రేక్షకులకు నేత్రపర్వం కావించిన కళాకారులను, వారి గురువులను ప్రశంసాపత్రాలు, విశిష్ట పురస్కారాలతో ఘనంగా సత్కరించి భారతీయ కళా సాంస్కృతిక వైభవాన్ని దశదిశలా చాటేవిధంగా అద్భుత కళాకారులను తీర్చిదిద్దుతున్న గురువులను అభినందించారు.

సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలి: మంత్రి కేటీఆర్

2014లో ఎల్‌బినగర్ ఎలా ఉండేది... 2023లో ఎలా ఉందో ఓటరు మహాశయులకు వివరించాలని కోరారు. ప్రపంచ నగరాలతో పోటీపడే విధంగా నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దామని అన్నారు. 2014 తర్వాత కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, ఫ్లైఓవర్ల నిర్మాణాలు జరిపామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్, నీటి కొరత లేదన్నారు. పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఐదు గంటలు కరెంటు ఇస్తుంటే మన రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. పని చేసే ప్రబుత్వానికి పట్టం కట్టాలన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడికి పట్టం కడితే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు, అంధకారం, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సంవత్సరానికి ఒకసారి ముఖ్యమంత్రిని మార్చే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్‌గుప్తా, మాజీ కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి, కొప్పుల విట్టల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, పద్మానాయక్, గజ్జల సుష్మమధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, గజ్జల మధుసూదన్‌రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు చింతల రవికుమార్, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాముడి దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయంచేసిన మహనీయుడు వాల్మీకి

ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్

చిక్కడపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త: మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడి దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయంచేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్ కీర్తించారు. ఆదివారం నగరంలోని బాగ్‌లింగంపల్లి సూర్యానగర్‌లో మహర్షి వాల్మీ జయంతి కార్యక్రమం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేందర్‌కుమార్, కె.సురేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ డి.సుధాకర్ మాట్లాడుతూ జగదానందకారకుడు, శరణాగత వత్సలుడు, సకల గుణాభిరాముడు అయిన శ్రీరాముడి దివ్యచరిత్రను, శ్రీరామనామ మాధుర్యాన్ని మనకందించిన కవికోకిట, ఆదికవి వాల్మీకి మహర్షి మానవాళి యావత్తు రుణపడి ఉంటుందని అన్నారు. ధర్మాత్ముడు, కరుణా సింధువు, సకల సద్గుణ సంపన్నుడు, గొప్ప ప్రజ్ఞాశాలి, మేరునగదీరుడు అయిన శ్రీరాముడి దివ్యచరిత్రను కావ్యరూపంలో అందించమని ఆదేశించిన బ్రహ్మదేవుడి ఆజ్ఞమేరకు శ్రీరాముడి కీర్తి పరిమళాలను ముల్లోకాల్లో గుబాళింపచేసిన వాల్మీకి మహర్షి విశేష వృత్తాలతో, అర్థవంతమైన చక్కని పదాలతో, శాస్త్ర అనుకూలమై సమాసాలు, సంధులు, మధురమైన అర్థవంతమైన వాఖ్యాతో కూడిన శ్రీరామాయణ మహాకావ్యాన్ని అందించారన్నారు. ఈకార్యక్రమంలో తిరుపతి యాదయ్య, సంఘం ప్రతినిధులు శ్యామ్‌లాల్ టక్,కరణ్, ఉపాధ్యక్షుడు సుభాష్, అనీల్, సునీల్, కమిటీ సభ్యులు పప్పు, అభిమన్యు, శివ, వికాస్, ప్రీతమ్, సాహిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌ను "వాస్త"గతం చేసుకొని తీరుతాం

రాజేంద్రనగర్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్

నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలమంతా సమిష్టిగా కష్టపడి ఈ దఫా రాజేంద్రనగర్ నియోజకవర్గంను "వాస్త"గతం చేసుకొని తీరుతామని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మణికొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలే ఈ దఫా కాంగ్రెస్ పార్టీ విజయానికి సోపానాలుగా మారాయన్నారు. నియంతృత్వ, దొరల పాలనతో రాష్ట్ర ప్రజలంతా విసుగు చెందారని, ఆది నుంచి అట్టడుగు వర్గాలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్‌వైపు ఆశగా ఎదిరి చూస్తున్నారని తెలిపారు. నాకు ఎన్నికల బరిలో దిగడం,విజయం సాధించడం గత మూడున్నర దశాబ్దాలుగా అలవాటుగా మారిందని, ఎమ్మెల్యేగా తొలిసారి అవకాశం వచ్చిందని, ఈ సారి సైతం గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓట్లు, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు గంపగుత్తగా సాధించి గెలిచి చూపిస్తానని స్పష్టం చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకెళ్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీలోని చాలా మంది సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు నాకు టచ్‌లోకి వచ్చారని ప్రణాలికబద్దంగా ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకు తొలి గెలుపు రుచి రాజేంద్రనగర్ నుంచే అందిస్తానని కస్తూరి నరేందర్ ముదిరాజ్ వివరించారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేశ్

నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఇవి దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయంటే ప్రతిపక్షాలు ప్రజలను మభ్యపెట్టడానికి వస్తాయని, వారి మాటలు నమ్మవద్దని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజు

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 29,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చెన్నారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్, బీజెపి ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసుగుచెందుపోయారని అన్నారు. పార్టీలను నమ్మి ఓటేసి గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి చేయడం మరిచారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాలుక బీసి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, అన్వర్, దామోదర్, యాదగిరిగౌడ్, సలీం. అంజనేయులు, చంద్రకాంత్‌రెడ్డి, గోబ్యానాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, ఆజం, నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాల పితామహుడు సిఎం కెసిఆర్

తెలంగాణకు బిఆర్ఎస్సే కరెక్ట్ పార్టీ
ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామలో బీఆర్ఎస్ ప్రచారంలో సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి

నందిగామ అక్టోబర్29,ప్రభాతవార్త : భారతదేశంశోని ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలను తెంగాణలో అమలు చేస్తూ సిఎం కెసిఆర్ పథకాల పితామహువుడుగా కీర్తి పొందుతున్నారని రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు ,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నందిగామ మండల కేంద్రంలో ఇంటింటి తిరిగి బీఆర్ఎస్ మేనిఫేస్టో పథకాలను ప్రజలకు వివరించారు.పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుభీమా,పెన్షన్,కళ్యాణ లక్ష్మ,షాదీముబారాక్ తదితర పథకాలను తెలియజేశారు.తెలంగాణకు బీఆర్ఎస్ కరెక్ట్ పార్టీ అని తెలంగాణ పర్యాపదం కెసిఆర్ అని అన్నారు.వచ్చేది మన ప్రభుత్వమే అని యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి,మాజీ ఎంపిటిసి జిల్లెల దామోదర్ రెడ్డి,అడ్వకేటు విక్రం శర్మ ,మాజీ ఉప సర్పంచ్ చింపోటి కృష్ణ గౌడ్,ఎండి సలామ్, రియాజ్,సయ్యద్ ఖాజ,సయ్యద్ జహేర్ ఖాన్,జాంగారి రాములు,తదితరులు ఉన్నారు.

ఎల్లవేళలా మీ ఇంటి బిడ్డగా తోడుంటా..

-బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు
-తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి
-ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

అమ్మ ఆశీర్వదించుమని చేతులు జోడించి మహిళల ఆశీర్వాదం తీసుకుంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నందిగామ అక్టోబర్29,ప్రభాతవార్త : ఎల్లవేళల మీ ఇంటి బిడ్డగా తోడుంటా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మరవద్దు,సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలు మీకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఊరూర మహిళల,ప్రజల ఆశీర్వాదం తీసుకొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,కేశంపేట ఫరుఖ్ నగర్ జడ్పిటిసిలు తండ్రా విశాల శ్రావణ్ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ ఎల్గనమోని యాదయ్య యాదవ్‌లతో కలిసి ఆరు గ్యారంటీ పథకాల మేనిఫేస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో మరోమారు అధికారంలోకి రావడం కోసం బీఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించి తిప్పి కోట్టాలని పిలుపునిచ్చారు.అవినీతి ప్రభుత్వాలను ఓడించాలని, మోసపోతే గోస పడతామని హితావు పలికారు.ఆరు గ్యారంటీ పథకాలకు జనం ఆకర్షితులై ప్రచారంలో బ్రహ్మరథం పడుతూ జన సంద్రలా కదిలిరావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు రెట్టింపు ఉత్సహంతో ప్రచారం కొనసాగిస్తున్నారు.

సిడి తండాలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మురళి, తదితరులు

నందిగామ అక్టోబర్29,ప్రభాతవార్త :
నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో బీఆర్ఎస్ నాయకుడు ముడావత్ గబ్రునాయక్ నూతన స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే తనయుడు ఎల్గమోని మురళియాదవ్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో గెలుపుకోసం వ్యూహా ప్రతివ్యూహాలను చర్చించినట్లు ఆ పార్టీ నాయకుడు చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈటగణేష్, సర్పంచ్ జెట్టావత్ రాజునాయక్, రాందాసు, ఆనంద్,పాత్లవంత్ చందర్, విస్లావత్ గోపాల్, జాంప, పాత్లవత్ కిషన్, రాత్లవత్ బిచ్యా, జెట్టావత్ మోహన్, పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి సేవకుడిలా ఉంటా

బిజెపి ఇ.పట్నం అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్

బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకుడిలా ఉండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఇబ్రహీంపట్నం బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఒ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...కేంద్రం ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధిని, కేంద్ర ప్రభుత్వంచే వచ్చే పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.వచ్చే ముప్పై రోజులు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు.ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండాను ఎగురవేయనికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి గెలుపుకు సహకరించాలన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు బిసి ముఖ్యమంత్రి కాలేదని బిజెపిని గెలిపిస్తే బిసి ముఖ్యమంత్రి అవుతారని ప్రజలకు వివరించారు.70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో, 10ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో పేదల బ్రతుకు ఏమీ మారలేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి అరుణ్ కుమార్,కొత్త అశోక్‌గౌడ్, పొరెడ్డి నర్సింహ్మా రెడ్డి, గోగిరెడ్డి లచ్చిరెడ్డి,అంజయ్య యాదవ్, యాదగిరి రెడ్డి,నాయిని సత్యనారాయణ, ముత్యాల బాస్కర్, దన్నె బాషయ్య,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా గౌని సురేష్‌గౌడ్

నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

మాడ్గుల,అక్టోబర్29,ప్రభాతవార్త: రంగారెడ్డిజిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా గౌని సురేష్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాలకుర్ల రవికాంత్ గౌడ్ ఆదివారం నియామక పత్రాని సురేష్‌గౌడ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ నియమించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు యువజన కాంగ్రెస్ ముందుడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ఠాకూర్ బాలాజీ సింగ్,మాడ్గుల ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి,సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్,బ్రాహ్మపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్ నాయకులు సత్యంగౌడ్,యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, నదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతాలు

- గ్రామీణ ప్రాంతాలన్ని గులాభమయమే..
- ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

పీర్లగూడ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, అక్టోంబర్ 29, (ప్రభాతవార్త) : ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గంలో ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివారం షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, మహల్‌ఎలికట్ట, పీర్లగూడ, మొగిలిగిద్ద, రంగంపల్లి, నాగులపల్లి తదితర గ్రామాల్లో ముమ్మరంగా పర్యాటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, సర్పంచులు గ్రామ మహిళలు బ్రహ్మరథం పడుతూ వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు మీకే ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్‌పార్టీ చెప్పే మాయమాటలు అసలు నమ్మొద్దని ఆయన వివరించారు. గడిచిన 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేయలేకపోయిందని ఆయన విమర్శించారు. కరెంటు కష్టాలతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెంట ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ల పాలనను తరిమి కొడదాం

- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి
- వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా కేశంపేట మండలంలో ప్రచారం



వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, జడ్పీటీసీలు

షాద్‌నగర్, అక్టోంబర్ 29, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన రజాకార్ల పాలనను తలపిస్తుందని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని తరిమి కొడదామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం షాద్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లిశంకర్‌కు మద్దతుగా కేశంపేట మండల పరిధిలోని బైర్‌ఖాన్‌పల్లి, మంగళిగూడ, కొనియాపల్లి, సంతాపూర్, పాటిగడ్డ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ హయంలోనే నిరుపేదలకు కూడు, గుడ్డ, గుడ్డ సమయానికి అందయాని వారు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరిగిందని, నీరుపేదలకు అండగా నిలిచిందని అన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పేదలకు ఇండ్లు లేవు, దళితులకు మూడు ఎకరాల పొలం లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు అంటూ విమర్శించారు. ఇకనైనా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు అందుతాయని వారు గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు వీరేశం, సీనియర్ నాయకులు జగదీశ్వర్, సురేష్‌రెడ్డి తదితదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త: ఆశీర్వదించండి ఇప్పుడు జరిగిన అభివృద్ధి కంటే డబుల్ అభివృద్ధి చేసి చూపిస్తానని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని లోయపల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ... వచ్చే ఏడాది జూన్ నెల నాటికి నియోజకవర్గం లో ఏర్పాటు అవుతున్న ఫాక్స్‌కాన్ కంపె నీతో స్థానిక యువతకు 12వేల మందికి ఉద్యోగావకాశాలు అబించనున్నాయన్నారు. ఎన్నికలప్పుడే వచ్చే నాయకులను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఆయ న అన్నారు. ఎంకెఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ తో నియోజకవర్గంలోని 1068మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు.ఎంపిపి నర్మద, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, మంచాల మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్,నాయకులు భద్రీనాథ్ గుప్త తదితరులున్నారు.

మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

బిఆర్ఎస్‌లో చేరికలు..

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన సుమారు 30మంది ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజల కష్టాలు తెలిసిన నాయకున్ని ఎన్నుకుంటే ప్రజలకు మేలు జరుగుతుంది

స్వతంత్ర అభ్యర్థి కెఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి పిలుపు

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న స్వతంత్ర అభ్యర్తిగా పోటీచేస్తున్న కెఎంఆర్

కందుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త: ప్రజల కష్టాలను గుర్తించే నాయకున్ని ఎన్నుకోవడం ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతా యని మహేశ్వరం శాసనసభ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్తిగా పోటీ చేయనున్న కొత్తమనోహర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ఆదివారం కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి అభిమానులను ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీల అభ్యర్తులకు ఒట్లువేసి గెలిపిస్తే పార్టీ పాలసీల ప్రకారం నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రజాసమస్యలకు సత్వర న్యాయం జరుగదన్నారు. స్వతంత్ర అభ్యర్తులకు ఒటువేస్తే ప్రజల పక్షాన సత్వరనిర్ణయం తీసుకునేఅవకాశాలు ఉంటాయన్నారు. సామాజిక సేవాకార్యక్రమాలలో కేఎంఆర్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు పేదవారి జీవితాలలో అనందాన్ని నింపుతున్నాయన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇప్పటివరకు వేలాదిమందికి 60గజాల ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. పేదకుటుంబంలో పెళ్లి జరిగితే పుట్టింటి కానుకగా పుస్తేమెట్టెలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శాసనసభ్యునిగా ప్రజలు ఆశీర్వదిస్తే ఈ కార్యక్రమాలను మరింతగా వస్తరిస్తామని అధికారంలో ఉన్నవారితో పోరాడి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతర సేవకునిగా పనిచేయడం జరుగుతుందన్నారు. ముచ్చర్ల పరిసర ప్రాంతాలలో ఫార్మాసిటి భూనిర్వాసితులకు సరైన న్యాయం జరిగేలా తనవంతు సేవలు అందించడం జరుగుతుందని పెర్కొన్నారు. స్తానిక నాయకునిగా ఈ ప్రాంతంపైన అవగాహన ఉన్న పేదల కష్టాలు తెలిసిన వాడిగా జరుగబోయే ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా మీముందుకు రావడం జరుగుతుందని మీ అమూల్యమైన ఒటు వేసి గిలిపిస్తే ప్రజలకు సేవకునిగా సేవలు అందించి ప్రజల రుణం తీర్చుకుంటానని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు మాజీ సర్పంచ్ బిక్షపతి, రాజేందర్, లక్ష్మయ్య, రాఘవేందర్, నాగార్జున, దశరథ, కుమార్, రాజయ్య, రాములు, స్తంతోష్, పవన్ కర్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ జూట కోరు పార్టీ

రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే ఖబర్దార్
భూ కబ్జాలకు పాల్పడుతున్నది బిఆర్ఎస్ నాయకులే !
కాంగ్రెస్ అభ్యర్థి డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, అక్టోబరు 29, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ జూట కోరు పార్టీ అని, తాండూరు నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడుతున్నది ముమ్మాటికి బిఆర్ఎస్ నాయకులేనని డీసీసీబి చైర్మెన్ కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ఎస్‌వీఆర్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబి మాజీ చైర్మెన్ పి,లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు పి,ఉత్తం చంద్ మాట్లాడుతూ తాండూరు మండలంలోని జిన్‌గుర్తి ప్రాంతంలో 206 సర్వేనెంబర్‌లో ఎకరానికి రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు రైతుల నుంచి సుమారు రూ. 2 కోట్లు బిఆర్ఎస్ నాయకులు దండుకున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డితోనే కాంగ్రెస్‌కు బలం పెరిగిందని, అతనిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాండూరు ప్రజలు రోహిత్‌రెడ్డిని నమ్ముకొని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అయన బిఆర్ఎస్ పార్టీకి కోట్ల రూపాయిలకు అమ్ముడు పోయాడని ఆరోపించారు. వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి హయంలో కాంగ్రెస్ గాలి ఎంతో వీచిందో ప్రస్తుతం రేవంత్‌రెడ్డి హయంలో కూడా అలానే వీస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి దాదాపు 80 సీట్లు గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. మల్లికార్జున్ ఖర్గె, సోనియా గాంధి, రాహుల్‌గాంధి ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెం టీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ మెనిపెస్టోను బిఆర్ఎస్ కాపి చేసిందని ఎద్దెవా చేశారు. కాంగ్రెస్ క్రమశిక్షణ గల పార్టీ అని, పామ్ హౌస్‌లో కూర్చుని బి ఫామ్ ఇచ్చె పార్టీ కాదని విమర్శించారు. తాండూరు ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజి, తాగునీటి సిస్టమ్స్ మరి అధ్వాన్నంగా ఉన్నాయని, కాగితాలపై కోట్ల రూపాయిలు ఉన్నాయి కాని అభివృద్ధి మాత్రం ఎక్కడ కనపడటంలేదని ఆరోపిం చారు. తాండూరు ప్రాంతానికి వచ్చిన నిధులతో ఎమ్మెల్యే అభివృద్ధి అయ్యాడే కాని తాండూరు అభివృద్ధి చెందలేదని అన్నారు. కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేసి కాంగ్రెస్ విజయంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సంపత్‌కుమార్,పి.జనార్ధన్‌రెడ్డి, పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షులు కొండపురం గోపాల్,సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, న్యాయవాది ఎల్లారెడ్డి,యువ నాయకులు రుద్రారం మహీపాల్‌రెడ్డి, అబ్దుల్ రవూప్,నాగప్ప, సాబెర్,ప్రభాకర్‌గౌడ్, రాందాసు, వడ్డె శ్రీనివాస్, రాములు నాయక్, రాందాసు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి డీసీసీబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రశ్రేణి నేతలుత

ఎన్నికల సమరంలో కాంగ్రెస్ అగ్రనేతలు

-చేయి..చేయి కలిపారు
-గెలుపు దిశగా దూకుడు పెంచిన కాంగ్రెస్

నందిగామ అక్టోబర్29,ప్రభాతవార్త : గుండెలపై కాంగ్రెస్ జెండా ఉందన్న ధైర్యం...కాంగ్రెస్ అగ్రనేతలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు తోడుగా ఎన్నికల ప్రచారం కనివిని ఎరుగని రీతిలో ఉపందుకుంది.ఆకలిగోన్న సింహాలవలే కాంగ్రెస్ అగ్రనేతలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,ఎఎంసి మాజీ చైర్మన్ ఎల్గనమోని యాదయ్య యాదవ్, కేశంపేట-ఫరుఖ్‌నగర్ జెడ్పిటిసిలు తండ్రా విశాలశ్రావణ్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబర్ అలీఖాన్, జమ్మూత్ ఖాన్,కార్మికనేత రఘుతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వీర్లపల్లికి వెన్నంటి ఉండడంతో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారిందన్నడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. ఎన్నికల ప్రచారంలో ఏ ఊరికి వెళ్లినా వేలాదిగా అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు ,తరలివస్తున్నారు.మహిళలు మంగళా హారతులు, కొలాటాలు,డప్పు చపుళ్లు మధ్య బాణసంచ పెళ్లల మధ్య ప్రచారం కొనసాగుతుండటం విశేషం.నా బలం ప్రజలు... కార్యకర్తలేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అంటున్నారు.ఎన్నికల సమరంలో ఎవరెన్ని నీచ రాజకీయాలు చేసినా, ఎంతమంది కట్టప్పలు వచ్చిన చివరకు గెలిచేది బహుమలేనని గుర్తుంచుకోవాలంటున్నారు.అగ్రశ్రేణి నేతలంతో చేయి చేయి కలిపి ప్రచారం కొనసాగించడంతో గెలుపు దిశగా కాంగ్రెస్ దూకుడు పెంచి విజయం దిశగా పయనిస్తుంది.

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెంకటేశ్వర్లుగౌడ్

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వెంకటేశ్వర్లుగౌడ్

మాడ్గుల,అక్టోబర్ 29,ప్రభాతవార్త: తెలంగాణ పంచాయితీ చాంబర్ కార్యదర్శి,కల్వకుర్తి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుద్దవల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ఆదివారం టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటేశ్వర్లు గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారణయరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేవంత్‌రెడ్డి వెంకటేశ్వర్లుగౌడ్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ఠాకూర్ బాలాజీ సింగ్,మాడ్గుల ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి,మాడ్గుల ఎంపిటిసి సభ్యులు కొత్త పాండ్‌గౌడ్,బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య,మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య,మాజీ సర్పంచ్‌లు యాదయ్యగౌడ్, నారయణగౌడ్,పురుషోత్తంరెడ్డి,గోపాల్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీలు దేవయ్యగౌడ్,పర్వతాలు,సింగిల్ విండో డైరెక్టర్‌లు బాలమోని వెంకటయ్యగౌడ్,కొప్పుల జగన్‌గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్‌గౌడ్,మాడ్గుల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతిగౌడ్, నాయకులు సూదిని చంద్రశేకర్‌రెడ్డి,కోదండ వెంకటరెడ్డి, కృష్ణయ్యగౌడ్,గౌని అరవింద్‌గౌడ్,జర్పుల లాక్యనాయక్, శ్రీశైలం,భాస్కర్,భూపేష్ చారి,తోలు తిర్పతయ్య,శీత వెంకటేష్, షేక్ షకీల్,బండ రాములు,శ్రీనివాస్‌గౌడ్,గణేష్‌గౌడ్,గౌని సురేష్ గౌడ్, నదిశ్వర్‌గౌడ్,గజ్జ సత

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నోడల్ అధికారుల, సంబంధిత అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పలువురు అధికారులు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29, ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగ అధికారులకు కేటాయించిన ఎన్నికల బాధ్యతలను సమన్వయంతో ఉంటూ నిర్వహించాలన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీమ్, పోలీసులు, ఎక్సైజ్ ఇన్‌కమ్‌టాక్సు, జిఎస్‌టి నోడల్ అధికారులతో సమన్వయ సమావేశంను నిర్వహించారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగ పకడ్బంధీగ జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియమావళి మేరకు సీజ్ చేయాలని, ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండ పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమీక్షించుకుని త్వరగ చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ అయిన నగదు, బంగారం ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నపుడు సరైన పత్రాలతో రికార్డులు నమోదు చేయాలని, బృందాలు సరిగ్గా పని చేసి నివేధికలు ఇవ్వాలన్నారు. జిల్లాలో అక్రమ మద్యం, నగదుపై గట్టి నిఘా పెట్టాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పలువురు జిల్లానోడల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

అనంతారం గ్రామానికి చెందిన పలువురు బిజెపి,కాంగ్రెస్ నాయకులు,యువకులు బిఆర్ఎస్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 29, ప్రభాతవార్త

అనంతారం, పోతారం, పొన్నాల్ గ్రామాలకు చెందిన పలువురు బిజెపి,కాంగ్రెస్ నాయకులు, యువకులు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామం నుంచి మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం, పోతారం గ్రామాల నుంచి పలువురు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు బిఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మల్లారెడ్డి నివాసంకు పలువురు బిజెపి,కాంగ్రెస్ నాయకులు, యువకులు ఆయా మండలాల, గ్రామాల నాయకులతో కలిసి వెళ్లి బిఆర్ఎస్‌లో చేరారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలు చూసి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి టి.అనిల్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు గౌస్‌పాషా, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పోతారం సర్పంచు వంగ హరిమోహన్‌రెడ్డి, అనంతారం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు రాంరెడ్డి, పోతారం గ్రామ అధ్యక్షులు రాజిరెడ్డి, బిఆర్ఎస్‌లో చేరిన వారిలో వంగ నాగార్జునరెడ్డి, దేవేందర్‌గౌడ్, శివరాంరెడ్డి, శివ గణేశ్, శ్యామ్ సన్‌రాజు, డి.అరవిందరెడ్డి, శ్రావన్‌రెడ్డి, మధురెడ్డి, చందు పటేల్, వరుణ్, బాబుయాదవ్, ప్రదీప్,నవీన్, ప్రశాంత్, సంజయ్, లక్ష్మణ్, ఐలేన్, సాయి, ప్రశాంత్, సోని తదితరులు ఉన్నారు.పొన్నాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి భర్త కృష్ణ కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరినట్లు మండల ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి తెలిపారు. దీనిలో ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు వేణుగౌడ్, ప్రభాకర్, రమేశ్, కుమార్, అజయ్‌లక్ష్మి, శివ పలువురు నాయకులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

మేడ్చల్, అక్టోబర్ 29. ప్రభాతవార్త : మేడ్చల్‌లో బీఆర్ఎస్‌లో చేరికలు జోరు కొనసాగుతున్నది. మేడ్చల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 30 మంది కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదే విదంగా మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం, శామీర్‌పేట మండలంలోని పొన్నాల గ్రామానికి చెందిన నాయకులతో పాటు మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన ఇరత పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేశారు.పార్టీలో చేరిన వారికి మంత్రి కండావా కప్పి ఆహ్వానించారు. పదేండ్లల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఆకర్శితులైన ఇతర పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన ఘన్‌పూర్ గ్రామ నాయకులు మైపాల్, గణేష్, అంజనేయులు, సాయి ప్రసాద్, సతీష్, కిషోర్ మండల నాయకులు దయానంద్ యాదవ్, దర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, రవి నాయక్ పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి సేవలను గుర్తించి గెలిపించాలి

ఘట్‌కేసర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త: రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డు పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో ఆమె బీఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా కాలనీల్లో ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మంత్రి మల్లారెడ్డి ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రజలకు పలు సంక్షేమ పథకాల ద్వారా ఎదో ఒక విధంగా లబ్ధి చేకూర్చారని మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముభాకర్, రైతుబంధు, రైతుభీమా, సీఎం సహాయనిధి, ఆరోగ్య చికిత్స, కేసీఆర్ కిట్, గురుకులాల విద్య తదితర పథకాలను చూసి మల్లారెడ్డి తిరిగి మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. మైనారిటీ సెల్ అధ్యక్షులు కుతుబుద్దిన్, శశిబేగం, హబీబ్, సలీం, మురళీ, అస్లాం, జహంగీర్, ఫాయిమ్, విజయ్ జవీద్, సందీప్‌చారీ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మల్లారెడ్డి అందించిన సేవలను తెలియజేశారు. కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, బూత్‌కమిటీ సభ్యులు నజీర్, ప్రణయ్, గఫార్, వీరేశ్‌గుప్తా, శానవాజ్, కాలేదా బేగం పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఫైర్

-ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను విమర్శిస్తే ప్రజలు నమ్మరు
-అంజయ్యయాదవ్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక వ్యక్తిగత విమర్శలు
-సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ధ్వజం

మాట్లాడుతున్న సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ

కొత్తూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :

ఓసారి ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, మీ పార్టీ 60ఏళ్లు పాలించిందని, ఇంకా కూడా అధికార దాహం తీరనట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాకులు చావాకులు మాట్లాడుతున్నారని,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఇంకిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తమ పార్టీలోకి ఎందుకు వచ్చారు...? ఎందుకు పోయారో...? తెలియదని, వచ్చిన వాళ్లు వచ్చారు పోయిన వాళ్లు పోయారు కానీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను దారుణంగా విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత నాలుగేళ్లుగా బీఆర్ఎస్ అధికారాన్ని అనుభవించిన ప్రతాప్‌రెడ్డి మళ్లి అధికార పార్టీని విమర్శించడం సబబు కాదన్నారు. ఆనాడు ఎమ్మెల్యే అంజయ్యను కీర్తించిన నోటితోనే మళ్లి విమర్శలు చేస్తే ప్రజలు మెచ్చుతారా... అని అన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గాన్ని పాలించిన ప్రతాప్‌రెడ్డిని ప్రజలు రెండు పర్యాయాలు ఓడించారని అయిన ఇంకా బుద్ధి జ్ఞానం రాలేదా అని ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను విమర్శిస్తే నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు సహించరని, ప్రతాప్‌రెడ్డి ఇలా బుద్ధి లేకుండా మాట్లాడతాడని తాము ఊహించలేదన్నారు. ఆయనకు కనీస జ్ఞానం కూడా కరువైందని నరసింహ్మారెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. అధికారం అనుభవించిన వాళ్లే ఇలా మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి ముగ్గురు ఎమ్మెల్యేలు అని విమర్శిస్తుండడం సరికాదన్నారు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటే తప్పేమిటి అని ప్రశ్నించారు. ప్రతాప్‌రెడ్డి తన పెద్దరికం నిలబెట్టుకుంటే మంచిదని లేకపోతే తమ కార్యకర్తలు కూడా అన్ని విషయాలు మాట్లాడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఉన్న కాలంలో మండల పార్టీ అధ్యక్షులు కూడా ఎమ్మెల్యేలుగా చలామణి అయ్యారని గుర్తు చేశారు. వీర్లపల్లి శంకర్ కూడా కొత్తూర్ ఉమ్మడి మండలం ఉన్నప్పుడు ఆయననే ఎమ్మెల్యేగా పెద్దరికం చేయలేదా అని ప్రశ్నించారు. తాము చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారంలా భావిస్తుండడం ప్రతాప్‌రెడ్డి సంస్కారానికి నిదర్శనమన్నారు. మరోసారి తమ ఎమ్మెల్యేను విమర్శిస్తే మర్యాద దక్కదని హెచ్చరించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గొప్ప నటుడని విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఇంకా చాలా గొప్ప నటుడు అని ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌పై చేస్తున్న వ్యాఖ్యలు సరికావని అన్నారు. రెండుసార్లు ప్రజలు చీ కొట్టినా ఇంకా పార్టీలు మార్చుతూ పబ్ బ్ం గడుపుతున్న నాయకులు ఎమ్మెల్యేను విమరి శ్ంచే స్థాయి కాదని హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయులపై రాజకీయ అక్కసుతో మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరిపాలనలో ఎంతో గొప్ప పనులు చేస్తున్నారని, ఆయనకు చేదోడు వాదోడుగా ఇద్దరు కుమారులు కూడా సహకారం అందిస్తున్నారని దానిని జీర్ణించుకోలేక ప్రజల్లో వ్యక్తిగతంగా విమర్శిస్తుండడం తగదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు లింగంనాయక్, వడ్డే బాలయ్య, నరసింహ్మారెడ్డి, కడల శ్రీశైలం, దామోదర్‌రెడ్డి, జైపాల్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

పచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి.
నిఘా బృందాలకు కలెక్టర్ భారతి హోలికేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిది హైదారాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విదులను పూర్తి పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అదికారి,కలెక్టర్ భారతి హోలికేరి సూచించారు. రాష్ట్ర శాసనసభ 2023 ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాల అదికారులకు ఆదివారం రంగారెడ్డి జిల్లా,జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలు నిరోధించడం,ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో శాసన సభ ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికల వ్యయం విషయంలో ఎలక్షన్ కమిషన్ తెలంగాణ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిఘా బృందాలు సమర్థవంతంగా,నిబద్ధతో నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని, అన్ని పార్టీలు,అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమదృష్టిలో వ్యవహరించాలన్నారు. తమపట్ల వివక్షను ప్రదర్శించాలనే ఫిర్యాదులు రాకుండా పక్కాగా విదులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల విదుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిఘా బృందాల దృష్టిని మళ్లించేందుకు పలువురు చేసే తప్పుడు ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని,అలాంటి వాటిపై తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చెక్‌పోస్టుల వద్ద పి.టి.జి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిబంధనలకనుగుణంగా సమర్థవంతంగా విదులు నిర్వహించాలని కలెక్టర్ భారతిహోలికేరి సూచించారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అవసర ఇబ్బందులు ఏర్పడకుండా సమన్వయంతో వ్యవహరించాలన్నారు. నగదును జప్తుచేసిన సందర్భాల్లో తగు రీతిలో పంచనామా నిర్వహించి తప్పనిసరిగా రశీదులను అందించాలని ఆదేశించారు. ఎన్నిలక నియమావళి తూ.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళి ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా గ్రీవెన్స్ కమిటీ చైర్మన్,జిల్లా పరిషత్ సీఈవో దిలీప్‌కుమార్, నోడల్ అదికారులు వెంకట్‌రెడ్డి, ధాత్రి దేవి, సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను మరోసారి గెలిపించాలి

కొత్తూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం అంధకారంలో కూరుకుపోతుందని కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలిపించాలని కొత్తూర్ మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ హయంలో రాష్ట్రం ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకుని ఓటు వేయాలన్నారు. 10ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని అలాంటి అభివృద్ధి కావాలని ఇతర రాష్ట్రాలు కూడా కోరుకుంటున్నాయన్నారు. గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు కొత్తూర్‌కు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయంలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ నిధులు వరదలా వచ్చాయన్నారు.ఆ అభివృద్ధి అలాగే కొనసాగాలంటే మళ్లి అంజయ్యయాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి పదేళ్లు వెనుకకు పోతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సదానందగౌడ్, గోవింద్‌రెడ్డి, జనార్దన్‌చారి, బ్యాగరి యాదయ్య, కర్రోళ్ల లక్ష్మయ్య, వైస్ చైర్మెన్ రవీందర్, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, శివకుమార్, రవినాయక్, భాస్కర్‌గౌడ్, శ్రీనుచారి, ఆంజనేయులుగౌడ్, సిటీ కేబుల్ వెంకటేష్, బాలరాజ్, శంకర్, రవీందర్‌యాదవ్, రాఘవేందర్, గణేష్‌యాదవ్, రాజుయాదవ్, నరసింహాయాదవ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

బంట్వారం,అక్టోబరు 29, ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమ పథకాలె బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని మండల ప్రధాన కార్యదర్శి సుదకర్ గౌడ్ పేరోన్నారు. సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టిమాత్రం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలైన రైతు బందు, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, లాంటి పథకాలతో ప్రజలకు సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిన దేశంలోనె నెంబర్ వన్ సీఎమ్ అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రాన్ని లభివృద్ధి పథంలో నడిపిన ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించాలని ఆయన కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్వంత్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో అంగరంగవైభవంగా

దుర్గామాత శోభాయాత్ర

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..ఆటాపాట

ఘట్‌కేసర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ పట్టణంలో దుర్గామాత శోభాయాత్ర అంగరంగవైభవంగా నిర్వహించారు. దసరా సందర్భంగా ఎదులాబాద్ రోడ్డులో మహంకాళి దేవాలయం వద్ద కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 15న దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరిపారు. అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో బ్యాండ్‌మేళాలు, వివిధ రకాల లైటింగ్స్, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, యువకుల నృత్యాలు, ఆర్కస్ట్రా ఆటా పాట ఆకట్టుకున్నాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఊరేగింపుకు విచ్చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులను ముత్యాలుయాదవ్, కార్తీక్‌యాదవ్‌లు శాలువాలతో సన్మానించారు. శనివారం రాత్రి దుర్గామాత శోభాయాత్రను అంగరంగవైభవంగా నిర్వహించి ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువులో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్,అక్టోబర్ 29ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ తదితర మండలాల్లో పర్యటించి కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని,అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు.గత 9 ఏళ్ల పాలనలో ఉద్యోగాల భర్తి లేకపోవడంతో పాటు గ్రూపు పరీక్షల రద్దుతో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్,కొడంగల్ నయ్యూం,దాము,సోమశేఖర్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్‌రెడ్డి

తాండూరు కాంగ్రెస్ సీటులో నీ రేటెంత రెడ్డి !

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, అక్టోబరు 29, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీలో టికెట్లు అమ్ముకునే వ్యక్తి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ బస్సు యాత్రలో బాగంగా శనివారం తాండూరు పర్యటనలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అయన ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరు కాంగ్రెస్ సీటును ఎంతకు అమ్ముకున్నావో ప్రజలకు చెప్పవలసిన అవసర ఎంతైన ఉందని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. తాండూరు సీటు రేవంత్‌రెడ్డి పెద్ద మొత్తంలో అమ్ముకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.తాండూరు ప్రజలకు సేవ చేసేందుకే బిఆర్ఎస్‌లో చేరానని అన్నారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు బ్రేకులు పడొద్దని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. తాండూరు ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయనని అన్నారు. నేను స్వంత లాభం కోసం ఆలోచన చేసి ఉంటే బిజేపి ప్రభుత్వం కోట్ల రూపాయిలతో పాటు జడ్ క్యాటగిరి భద్రత కల్పిస్తానన్న ఆ పార్టీలో చేరలేదని అన్నారు. తాండూరు అభివృద్ధికి నూటికి నూరు శాతము అమలు చేసిన ఎమ్మెల్యే తానేనని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుయుక్తుల పన్నిన తాండూరులో గెలిచేది బిఆర్ఎస్‌పార్టేనని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, జిలా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శిగా సామ్సన్ ఎన్నిక

చేవెళ్ల, అక్టోంబరు 29, ప్రభాతవార్త

చేవెళ్ల నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శిగా సామ్సన్ ఎన్నికచేసినట్లు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి అబ్దుల్ నయీమ్ తెలిపారు. ఎన్ఎస్‌యుఐ చేవెళ్ల నియోజకవర్గ ఉపాధ్యక్షుడుగా ఎండి.యజాస్, కార్యదర్శులుగా శివకుమార్, రెవంత్‌లను